నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023
BHADRADRI KOTHAGUDEM
పేజీలు PAGES : 12

- ఉమ్మడి జిల్లాలో జోరుగా బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం
- సీఎం కేసీఆర్ మూడుసార్ల పర్యటనతో మరింత ఉత్సాహం
- బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన
- ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తున్న శ్రేణులు
- నియోజకవర్గాల్లో అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యుల విస్తృత ప్రచారం




# కార్.. టాప్‌గేర్

నామినేషన్ల గడువుకు ముందే బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం టాప్ గేర్‌లో సాగుతోంది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన నాటి నుంచి ఎడతెరిపి లేకుండా అభ్యర్థులతోపాటు వారి కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. ఖమ్మంలో మంత్రి పువ్వాడ సతీమణి వసంతలక్ష్మి, పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ, ఇద్దరు కుమార్తెలు దీపిక, దీప్తి, మధిరలో లింగాల కమల్‌రాజు కూతురు అభిజ్ఞ వాడవాడలా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నియోజకవర్గంలోని ఊరూరా.. ఇంటింటికీ తిరుగుతూ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అభ్యర్థిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే పాలేరు, సత్తుపల్లి, ఇల్లెందు, కొత్తగూడెం, ఖమ్మం నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేయడంతో పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది. రెట్టించిన ఉత్సాహంతో గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను గడపగడపకూ పంచుతూ.. అందులోని హామీ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. నిరంతర అభివృద్ధి కొనసాగాలంటే.. ప్రభుత్వ పథకాలు మరింత రెట్టింపు కావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని చెబుతున్నారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత ఓటరుగా మీ చేతుల్లోనే ఉందని వివరిస్తూ చేతులు జోడించి ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

*- ఖమ్మం, నవంబర్ 8*
*(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

లోపలి పేజీల్లో..



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు

## ఇంటింటికీ గులాబీ దళం

- ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న తెల్లం
- బీఆర్ఎస్‌కు వ్యాపార, పారిశ్రామిక వర్గాల మద్దతు

2

## పదేళ్లలో ఖమ్మాన్ని తీర్చిదిద్దా..

మంత్రిగా ఉండడం వల్లనే రూ.2,500 కోట్ల నిధులు తెచ్చా..
నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ ఇన్ని నిధులు రాలేదు..
ఎవరు ఎంతటి అభివృద్ధిని చేశారో నగర ప్రజలు గమనించాలి
డివిజన్ల ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

8

## సీఎం కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ

- మరోసారి గెలిపించండి.. మరింత అభివృద్ధి చేస్తా..
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా
- మండలంలో విస్తృతంగా పర్యటన
- గ్రామాల్లో అపూర్వ స్వాగతం పలికిన ఓటర్లు

8వ పేజీలో



బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న 'మెచ్చా'



కరకగూడెం మండలం పద్మాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న విప్ రేగా

## రూ.వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే 'పినపాక'లో మెరుగైన పాలన
13న ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయండి
కరకగూడెం మండల ప్రచారంలో ప్రభుత్వ విప్ రేగా

8

## ఐదేళ్లలో రూ.1,800 కోట్ల నిధులు

- సీఎం కేసీఆర్ సహకారం వల్లనే ఎన్నడూ లేనంత అభివృద్ధి
- ప్రగతి కొనసాగాలంటే మరోమారు బీఆర్ఎస్ సర్కారు రావాలి
- బయ్యారం ప్రచారంలో ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్

వివరాలు IV లో..



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్